

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 1 జనవరి 2026 పేజీలు 8


## నల్గొండ జిల్లా నూతన కలెక్టర్‌గా బి. చంద్రశేఖర్





**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేం దుకు కృషి చేస్తానని నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ బి .చంద్రశేఖర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నల్గొండ జిల్లా కలెక్టర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తాను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులందరికీ అందించేం దుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందరరేగా ఆయన జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేశారు. నూతన జిల్లా కలెక్టర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన బి. చంద్రశేఖర్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జి అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి,సమాచార శాఖ సహాయ సంచాలకులు యు.వెంకటేశ్వర్లు,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిసిసి బ్యాంక్ సీఈవో శంకర్ నాయక్, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, నల్గొండ తహసీల్దార్ పరుశురాం, ఈ- జిల్లా మేనేజర్ దుర్గా రావు,కలెక్టర్ కార్యాలయ విభాగాల అధి,పతులు, జిల్లా కలెక్టర్ సీసీలు ప్రసాద్, కరుణాకర్ రెడ్డి,పలువురు మీడియా ప్రతినిధులు, పూల మొక్కలు,పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

### బుద్ధవనం సందర్శించిన వియత్నాం

## బౌద్ధ భిక్షువులు



**నాగార్జునసాగర్ ,మేజర్ న్యూస్ః** అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌ను వియత్నాం దేశానికి చెందిన బౌద్ధ భిక్షువులు బుధవారం బుద్ధవనాన్ని సందర్శించారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ లోని బౌద్ధ అధ్యయన కేంద్రంలో పరిశోధన చేస్తున్న వియత్నాం బౌద్ధ భిక్షువులు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నాగార్జున కొండ మహాస్తూపాన్ని అలాగే మ్యూజియంలోని చారిత్రక శిల్పాలను సందర్శించిన అనంతరం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనాన్ని సందర్శించారు. వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్రలు స్వాగతం పలికి బుద్ధవనం విశేషాలని వివరించారు. త్రీరత్న, దాతు పూజ నిర్వహించిన అనంతరం మహాస్తూపం సమావేశ మందిరంలో లఘు చిత్రాన్ని వీక్షించారు. వీరికి బుద్ధవనం వివరాలు తెలియచేసే బ్రోచర్లను అందజేశారు.

### ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

#### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూర్ మున్సిపాలిటీకి సంబంధించి అన్ని వార్డులలో పోలింగ్ స్టేషన్ల వారిగా ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మున్సిపల్ కమిషనర్ కె సతీష్ కుమార్ ను ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో 12 వార్డులలోని, 25 పోలింగ్ కేంద్రాల వారిగా తయారు చేస్తున్న ఓటర్ల జాబితాను అడిషనల్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఓటర్ల నమోదులో అవకతవకలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా పోలింగ్ స్టేషన్ లో సమాచారాన్ని పునర్వ్యవస్థీకరించి పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల రోల్స్ లో డేటాను చేర్చాలని సూచించారు. జనవరి 1న పేర్లు, చిరునామాల పై అభ్యంతరాలను స్వీకరించి అనంతరం నోటీసు బోర్డులపై పోలింగ్ స్టేషన్ల వారిగా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రచురించాలని ఆదేశించారు. (మిగతా వార్త 2వ పేజీలో)

## వేణుగోపాల అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారు





**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ః** శ్రీ స్వయంభూ పంచనారసింహ క్షేత్రముగా విలసిల్లుచున్న శ్రీ యాదగిరిలక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో శ్రీ స్వామివారి అధ్యయ నోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహింపబడుతున్నాయి. బుధవారం రోజు ఉదయం శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అనంతరం అధ్యనోత్సవములలో భాగంగా దివ్య ప్రబంధ పారాయణములు, పారా యణీకులచే నిర్వహింపబడినవి. అనంతరం శ్రీ స్వామి వారిని శ్రీ వేణు గోపాలస్వామి (కృష్ణాలంకారం) గావించి భక్తుల దర్శనార్థం ఆలయ తిరువీధులలో ఊరేగింపు వేడుక కావించిరి. ఈ వేడుకలను పాంచరాత్రాగమరిత్యా ప్రధానార్చకులు, ఉప ప్రధానార్చకులు, అర్చకులు, వేద పండితులు, అత్యంత వైభవంగా నిర్వహించిరి. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి , కార్య నిర్వహణాధికారి ఎస్. వెంకటరావుగారు, ఉప కార్యనిర్వాహణాధికారి గారు, సహాయ కార్య నిర్వహణా ధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకొన్నారు.

**శ్రీ వేణుగోపాల (కృష్ణాంకార) విశిష్టత:**

భగవానుడి లీలావతారములలో అదుతేమైన తత్వములు ఎన్నో ఉన్ననూ వైభవోపేతమైన అవతారము శ్రీకృష్ణాతారం. శ్రీకృష్ణుని అలంకార విశిష్టత అంటే ఆయన స్వరూప సౌందర్యాన్ని, దివ్య తత్వాన్ని, లీలలను వివిధ రూపాల్లో కీర్తించడం. అదుతేమైన జన్మ ప్రక్రియతో పాటు లీలా విశేషములను ప్రకటించిన తీరు నేటి వేణుగోపాల స్వామి అలంకార విశేషము తెలియజేయుచున్నది.వేణువు అనగా వెదురు బొంగు. దానిలో త్రిగుణ రహితమైన శుద్ధ, నిర్మల, అంతఃకరణ స్వరూపమును దర్శింపచేస్తూ దానిపై భోగ విరక్తికి సూచకములైన రంధ్రముల ద్వారా భగవానుడు స్వయంగా సర్వవేద సారభూతమైన ప్రణవమును (ఓంకారమును) వినిపిం చుట అద్భుతమ్మైనన లీల ఈ వేణుగోపాల లీల బ్రహ్మాది దేవతలు, ఆబాల గోపాలము, రుషిపుంగవులు,రుషిపత్నులు, ఈ వేణుగానానికి పరవశించుట విశేషమైంది.శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యారాధనల అధ్యయనోత్సవములలో భాగంగా (మిగతా వార్త 2వ పేజీలో)

# 372 మందికి మందికి నోటీసులు

## కోదాడ పెద్ద చెరువు ఆక్రమించి ఇండ్లు నిర్మాణం చేశారన్న చెన్నై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు

### వారం రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశాలు

### కొత్త సంవత్సరంలో పిడుగు లాంటి వార్త



కోదాడ, మేజర్ న్యూస్ః కోదాడ పెద్ద చెరువును ఆక్రమించి ఇల్లు కట్టారు అని 372 మంది ఇండ్ల యజమానులకు చెన్నైకి చెందిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు నుండి బుధవారం నోటీసులు అందాయి. నోటీసులో పేర్కొన్న విధంగా తగు రీతిలో స్పందించి వారం రోజుల్లో చెన్నై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు కు వచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినట్లు పలువురు నోటీసు అందుకున్న ఇండ్ల యజమానులు తెలిపారు. అందుకు సంబంధించిన నోటీసులు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎంఆర్ఓ లకు పంపించగా తహసిల్దార్ నుండి బుధవారం లబ్ధిదారులకు చేరినట్లు పలువు తెలిపారు. సెంట్రల్ గవర్నమెంట్ అటవీ భూముల శాఖ వారు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తుంది. వివరాల్లోకెళ్తే కోదాడ పెద్ద చెరువు విస్తరణ మొత్తం 727 ఎకరాలు కాగా అందులో 415 ఎకరాల 27 కుంటలు ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉండగా, 107 ఎకరాల 7 కుంటల ప్రభుత్వ భూమి, 49 ఎకరాల 4 కుంటల అసైన్మెంట్ భూములు, 34 ఎకరాల 32 కుంటల ఇనాం భూములు, 121 ఎకరాల 36 కుంటల పట్టా భూములు ఉండగా అందులో 2010 వరకు 319 ఇల్లు ఆక్రమించి కట్టారని ఆ తర్వాత కబ్జాకు గురి కాలేదని గతంలో తాసిల్దార్ సర్వే చేసి నివేదిక అందజేసినట్లు నోటీసులో పేర్కొన్నారు. తాసిల్దారు నివేదిక ప్రకారం నేషనల్ గ్రీన్ ట్రిపునల్ కోర్టు 2010 తర్వాత ఏమైనా ఆక్రమణలు జరిగాయ అని మున్సిపల్ కమిషనర్ వివరణ కోసం ఆదేశించారు. కోర్టు ఆదేశాల మేరకు పరిశీలించిన కమిషనర్ 2010 తర్వాత 53 ఇళ్లు అక్రమంగా నిర్మించారని నివేదిక అందజేసినట్లు అందులో తెలిపారు. దీంతో తాసిల్దార్ ఇచ్చిన నివేదికలో 319 ఇల్లు కమిషనర్ ఇచ్చిన నివేదికలో 53 ఇల్లు కలిపి 372 ఇండ్లు అక్రమంగా చెరువు భూమిలో నిర్మించినట్లు నిర్ధారించి నోటీసులు పంపినట్లు పలువురు తెలిపారు. వీటి విషయమై నోటీసు అందుకున్న యజమానులు వారం రోజుల్లో కోర్టుకు వచ్చి ఎవరైనా ఇవ్వాలని ఆదేశించారు. ఏదేమైనా నేడు కొత్త సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందరరేగా చెరువు పక్కన ఇల్లు నిర్మించుకున్న యజమానులకు కోర్టు నోటీసులు రావడం పిడుగు లాంటి వార్తల ఆందోళన చెందుతున్నారు.

### ఆక్రమించలేదు పక్కా డాక్యుమెంట్లు ఉన్నాయిః మాజీ ఎంపీటీసీ అంబడి కర్ర శ్రీనివాస్



తాము చెరువు పక్కన ఇల్లు నిర్మించుకున్నప్పటికీ ఆక్రమించి తట్టుకోలేదని కష్టపడి సంపాదించిన డబ్బుతో నాగు బండి రామ్మూర్తి వాళ్ళ కుటుంబీకుల నుండి ఆ భూములు కొనుగోలు చేసి కోదాడ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేయించుకున్నామని అందుకు పక్కా డాక్యుమెంట్లు ఉన్నాయని, తాము నిర్మించిన ఇంటికి మున్సిపాలిటీ అనుమతులు కూడా ఉన్నాయని, ఇంటి పనులు కూడా కడుతున్నామని కోర్టు నోటీసులకు తమ దగ్గర ఉన్న అన్ని ఆధారాలు అందిస్తామని మాజీ ఎంపీటీసీ అంబడి కర్ర శ్రీనివాస్ తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు



**ఆత్మకూర్(ఎం), మేజర్ న్యూస్:** మండలంలో వివిధ పత్రికలో ఎలక్ట్రానిక్ మీడియా లో పనిచేస్తున్నటువంటి జర్నలిస్ట్‌లకు శ్రేయోభిలాషులకు మిత్రులకు.. తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆత్మ కూర్ మండల అధ్యక్షుడు గడ్డం నాగరాజు నూతన సంవత్సర శుభాకాంక్షలుతెలియజేశారు..అనంతరం మాట్లాడుతూ పాత సంవత్సరం జ్ఞాపకాలను వదిలేస్తూ..కొత్త సంవత్సరంలోకి అడిగి పెడుతున్న ప్రతి ఒక్కరికి అష్టైశ్వర్యాలు కలిగి ఆరోగ్యంగా ఉంటూ సకల సంపదలతో తులదుగాలని,ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు సేవా మార్గాలను ఎంచుకొని తోటి వారిని గౌరవిస్తూ..మంచి చెడు మర్యాదలు కలిగి ఉండాలని..ముఖ్యంగా యువత చెడు మార్గంలో నడవకుండా చెడు వ్యసనాలకు గురి కాకుం డా..ఇకనైనా మంచి మార్గాలను ఎంచుకొని బాగా చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని.కానీ పెంచి పోషించిన తల్లిదండ్రులను ఎప్పుడు చిన్నచూపు చూడకుండా వారు చెప్పే మంచి విషయాలను అలవర్చుకొని జీవితాన్ని సాగించాలని అన్నారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు శుభాకాంక్షలు తెలిపారు. 2026 వ సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందంతో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదల, కృషితో తో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునుందించే సంవత్సరం కావాలని కలెక్టర్ అభిలషించారు.తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకుబొకేలు, , శాలువాలు తేవొద్దని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు

## పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్




**ఆలేరు,మేజర్ న్యూస్:** ఆలేరు బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాదిరి ఎన్నికలు (మాక్ పోలింగ్) విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే ఎన్నికల పట్ల అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు.పాఠ్యాంశాల్లో నేర్చుకున్న ఎన్నికల నిర్వహణను ప్రయోగాత్మకంగా చూడడం వల్ల విద్యార్థుల్లో మరింత అవగాహన పెరుగుతుందన్నారు.ఎన్నికల నోటిఫికేషన్ విడుదల,అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ,అర్హత లేని దరఖాస్తుల తిరస్కరణ, తుది అభ్యర్థుల జాబితా ప్రకటించడం, ప్రచారానికి సమయం ఇవ్వడం,నిరీ?త రోజున ఎన్నికలు నిర్వహించడం,ఓట్ల లెక్కింపు, తుది ఫలితాల ప్రకటన,ఎన్నికైన వారికి సర్టిఫికెట్లు అందజేయడం వంటి అన్ని అంశాలను ఈ మాక్ పోలింగ్ ప్రక్రియలో చేపట్టినట్లు తెలిపారు.సోషల్ టీచర్ సుజారాణి పర్యవేక్షణలో నిర్వహించిన ఈ మాక్ పోలింగ్‌లో పాఠశాల ఉపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి,హేమలత, డా.పోరెడ్డి రంగయ్య, జే.సైదులు,దూడల వెంకటేష్, కే.మల్లేశం, ఆదినారాయణ, జ్యోత్స్న,ఎన్.సి.సి క్యాడెట్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ఎన్.సి.సి ఆఫీసర్ దూడల వెంకటేష్ మరియు ఎన్.సి.సి క్యాడెట్లు విశేష సహకారం అందించారు.విద్యార్థులు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటర్ల జాబితా తయారీ ప్రచురణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

జనవరి 5న మున్సిపాలిటీ స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలన్నారు. 6న జిల్లా స్థాయిలో ఎన్నికల అధికారుల సమీక్ష అనంతరం జనవరి 10న తుది ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీ ఎన్నికలకు ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.

## వేణుగోపాల అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారు

((మొదటి పేజీ తరువాయి)

బుధవారం రోజు సాయంకాలం ద్రావిడ ప్రబంధ సేవా కాలము పారాయణిక స్వాములచే నిర్వహిం పబడును. అనంతరము శ్రీ స్వామి వారిని గోవర్ధన గిరిధారి గా అలంక రించి భక్తుల దర్శనార్థము ఆలయ తిరువీధులలో ఊరేగింపు వేడుక నిర్వహించెదరు. ఈ వేడుకలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొని శ్రీస్వామివారిని దర్శించుకున్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కొయిగూరవాని బావి సర్పంచ్



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం కోయుగూరవాని బావి గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ ముసుగు రాజ్యలక్ష్మి పృథ్వి సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన వారం రోజులకే గ్రామానికి సంబంధించిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఇందులో భాగంగా బుధవారం నల్లగొండ- దేవరకొండ ప్రధాన రహదారి నుండి కోయిగూరవాని బావి గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగి వాహనదారులకు,బాటసారులకు ఇబ్బంది కలిగిస్తున్న కంప చెట్లను జేసీబీ తో తొలగించే పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాటాడుతూ.. తమపై నమ్మకం ఉంచి సర్పంచ్ గా గెలిపించిన కోయిగూరవాని బావి గ్రామ పంచాయతీ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, రానున్న ఐదేళ్ల కాలంలో గ్రామ పంచాయతీకి అవసరమైన మౌలిక వసతులను అన్నిటినీ సమకూర్చి కోయిగూరవాని బావి గ్రామపంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని తెలిపారు.సర్పంచిగా గెలిచిన కొద్ది రోజులకే అభివృద్ధి పనులపై దృష్టి క్రేందికరించిన సర్పంచ్ ముసుగు రాజ్యలక్ష్మి పృద్వీని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు ఎంపీడీవో మహేష్,పంచాయతీ కార్యదర్శి క్రాంతి,కొయిగూరవాని బావి ఉప సర్పంచ్ ఇందిర గోవర్ధన్ రెడ్డి,వార్డు మెంబర్లు పులకరం రోజా యాలాద్రి,పోలే లక్ష్మమ్మ,గుర్రంపోడు మండల అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు




**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ః** వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామివారు భక్తులకు దర్శనంఇచ్చారు బుధవారం గజరాజును మూడవీధుల్లో ఊరేగించారు అనం తరం ఆలయఅర్చకులు ఆలయవ్యవస్థాపకులు సమక్షంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు భక్తులు వైకుంఠ ఏకాదశి సందర్భం గా భవిత సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని అదేవిధంగా గజరాజు దర్శనం పొందారు బుధవారం కూడా పలువురు ప్రముఖులు భక్తులకుఅధికసంఖ్యలోపాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌కు భూమి పూజ చేసిన మంత్రి వివేక్

**అడ్డగూడూరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చింది కేసీఆర్ మరియు ఆయన కుటుంబమేనని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో రూ. 47 కోట్ల 11 లక్షలతో నూతనంగా నిర్మించే ఐటిఐ , అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ కు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తో కలిసి ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్లు బీఆర్ఎస్ నాయకులు దోచుకున్నారని విమర్శించారు. ప్రజలు మార్పు కోరుకుంటేనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. రాష్ట్రంలో 65 ఐటిఐ కాలేజీలు ఉండగా బీఆర్ఎస్ ప్రభుత్వం వాటికి నిధులు ఇవ్వకుండా నాశనం చేసిందని ఆరోపించారు. యువత మరియు విద్యార్థులలో అడ్వాన్స్ టెక్నాలజీ స్కిల్స్ పెంచి వారికి ఉద్యోగాలు కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి మరో 46 ఐటిఐ కళాశాలలు మరియు అడ్వాన్స్ సెంటర్లు ప్రారంభించాలని వాటికి శ్రీకారం చుట్టారని ఆ దిశగానే ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్యం కోసం పెద్దపీట వేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టీచర్లు లేని ప్రభుత్వ స్కూలు ఉండొద్దనే లక్ష్యంతో 50



వేల టీచర్ల పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. ఇప్పటికే మొత్తం లక్ష ఉద్యోగాలు భర్తీ చేయగా మరో 40 వేల ఉద్యోగాల కోసం త్వరలోనే నోటిఫికేషన్లు విడుదల చేస్తామన్నారు. ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాల్లోనే రూ. 3 వేల కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని అన్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన నియోజకవర్గం ఉందని అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఎమ్మెల్యేలు వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఇండస్ట్రియల్ జేడి నాగేష్, ఆర్డీవో భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీ ఉత్తర గిరి కరుణ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా మాంద్ర, కక్కిరేణి,ఉత్తటూర్, పిల్లిగూడెం, గ్రామాల శివార్లలలో నార్లగుట్టపైనెలవై ఉన్న శ్రీశ్రీ ఉత్తరగిరి కరుణా లక్ష్మి నరసింహ స్వామివారి కళ్యాణం ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీ ఉత్తరపల్లి నరసింహచార్యులు ఉత్తరపల్లి మణికంఠ చార్యుల ఆధ్వర్యంలో కనుల పండువగా కళ్యాణోత్సవం జరిగింది, సిద్ధాంతి బేతోజుసత్యానారయణ శాస్త్రి విక్సనేనా పూజ పుణ్యాహవాచనం,స్వామి అభిషేకాలు, స్వామి వారి పాదాలు కడుకడం, నూతన పట్టు వస్త్రాలు, జిలుకర బెల్లం, మాంగళ్యధారణతలంబ్రాలు కళ్యాణ తంతుఘనంగా నిర్వహించారు ఈ కార్య క్రమం లో మాంద్ర సర్పంచ్ దొండరమేష్, ఉత్తటూరు సర్పంచ్ కోళ్ళ రామ క్రిష్ణ దంపతులు, సర్పంచ్ గావిజయం సాదిస్తే గుట్టకు మంచినీరు బోరు వసతి చేస్తాను అని అన్నాడు. సర్పంచ్ గెలిచి దంపతులు స్వామి వారి కళ్యాణం మీద కూర్చొని అనుకున్నాటుగావిజయం సాధించాను. స్వామి వారి మహోమై మగల దేవుడు అని కొనియాడాడు ఈ కార్య క్రమం లో మల్లె బోయిన రమేష్, మత్స్యగిరి,బండ శ్రీకాంత్ రెడ్డి,సామ ప్రవీణ్ రెడ్డి,అల్లు బెల్లి మధుసుధన్ రెడ్డి, బండ లక్ష్మరెడ్డి,నూకల సంతోష్, కోన్ డ్రెడి సత్తిరెడ్డి, గుండె భిక్షం, మైనంపాటి భాస్కర్ రెడ్డి,చోజు సత్యనారాయణ, భజన ర బృందం ప్రజ్ఞాపురం లింగస్వామి చేత రాశి సత్యయ్య, గుండె పూడి జానకిరామశర్మ,సరళ మైసమ్మ ప్రధాన అర్చకులు నాగార్జున నవీన్ శర్మ,నిధానపల్లి గుట్ట అర్చకులుశశిధర శర్మ, జువ్విగూడెం శ్రీ నరసింహ స్వామి అర్చకులుఅందోజు నరసింహ చారి, వట్టి మర్తి వేణుగోపాల స్వామి అర్చకులుఅక్కన పల్లిభిష్మాచారి, గాంధీ గుడి అర్చ కులు చోల్లేటిపవణ్ కుమార్, బ్రహ్మాచారి, హరి, గుండె రవి, గుంటోజు నర సింహ చారి,మాంద్రకక్కిరేణి, ఉత్తటూర్,పిల్లిగూడెం,తిరుమలగిరి, చాటబావి, తుమ్మలగూడెం, నార్కట్ పల్లి, చిట్యాల, వనిపాకల, పాల్గొన్నారు

# పినాకిల్ స్కూల్ లో ఫుడ్ ఫెస్టివల్



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** నేరేడుచర్ల పట్టణంలోని పినాకిల్ పాఠశాలలో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పినాకిల్ విద్యాసంస్థల అధినేత మదార్ మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో దేశంలోని ఆహార పద్ధతులు పల్లె, పట్నం ల పలుకరింత, పులకరింత, సామాజిక స్థితి గతుల విషయాలు, కుటుంబ బంధాలు, మానవ సంబంధాలు, సామూహిక జీవనానికి, బహుళ సంస్కృతి కి ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. ప్రాంతీయ వైవిధ్యం, జీవవైవిధ్య సంరక్షణకు దోహదం చేస్తాయన్నారు. ప్రకృతి తో మెలగడం ఈ ఫుడ్ ఫెస్టివల్ ప్రత్యేకత అని అన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో విద్యార్థులు 300 రకరకాల వంటకాలతో ఎగ్జిబిషన్ నిర్వహించారు. సంస్కృతి సంప్రదాయాలతో, ఆటపాటలతో అందరిని అలరించారు. మరుగునపడిన కళలను, వృత్తులను ప్రదర్శన ద్వారా దృశ్య రూపకం గావించారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్, పట్టణ ప్రముఖులు రాచకొండ రాంచందర్ రావు, పారేపల్లి శేఖర్ రావు, ఖాదర్, శ్రీలత, బాల వెంకటేశ్వర్లు, సరికొప్పుల నాగేశ్వరరావు, రాపోలు నవీన్, దేవి రెడ్డి నాగిరెడ్డి, పల్లెపంగు నాగరాజు, మధు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యాప్‌తో రైతులకు యూరియా ఇబ్బందులు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** రైతులు యూరియాను యాప్ దారి బుకింగ్ చేయాలనే కొత్త నిబంధనలతో రైతులు యాప్ తో బుకింగ్ చేయడం తెలియక రైతులుఇబ్బందిపడుతున్నారని సిపిఎం వేములపల్లి మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యూరియా కోసం కౌలు రైతులు పాసుబుక్కు లేకపోవడంతో పట్టా దారు స్థానికంగా లేఖ దూర ప్రాంతం లో ఉండి పాసుబుక్కులు ఇవ్వక పోవడం వలన యూరియా దొరకక చాలాఇబ్బందిపడుతున్నారన్నారు .దాదాపు 40 శాతం మంది కౌలు రైతులు ఉన్నారని వరి పొలాలు నాట్లు వేసి 20రోజులుగడిచినప్పటికీ రైతులు యూరియాను యాప్ తో బుకింగ్ చేయరాకయూరియాదొరకక అనేక ఇబ్బంది పడుతున్నారన్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి యూరియా అందుబాటు లో ఉందని చెబుతుండగా క్షేత్రస్థాయిలోఅలాంటి పరిస్థితిలేదన్నారు. రైతులఇబ్బందులు తొలగించాలంటే వెంటనే యాప్ ను తొలగించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ఉన్న రైతులకు గతంలోమాదిరి వ్యవసాయ అధికారుల ద్వారా యూరియాను అందజేయాలని కోరారు .లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామిరెడ్డి సిపిఎం మండల నాయకులు కోడిరెక్క వెంకన్న, పెంటమల్ల సుకన్య, రాములు ,తదితరులు పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామ సర్పంచ్ బొత్త రాములు మనుమడి జన్మదిన వేడుకల్లో తుర్కపల్లి మండల జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి హర్షవర్ధన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెండెం రవి. ఏశాల కృష్ణ. తునికి శ్రీనివాస్ గౌడ్, కళ్యాణ్ కొండల్, గడిపే ఇంద్రయ్య, జివిలికపల్లి మహేష్. కొత్త ఇంటి సురేష్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం



**రామన్నపేట మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ పలు వార్డులలో వార్డు మెంబర్లతో కలిసి వార్డులలో పర్యటిస్తూ సమస్యలను స్వీకరిస్తూ తక్షణమే పనులు చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా గ్రామ ప్రజలందరి సహకారంతో ముందుకెళ్తానని సమస్యలు ఏమి ఉన్నా నేరుగా నా దృష్టికి తేవాలని ఈ సందర్భంగా అన్నారు మవీరి వెంట పాల్గొన్నవారు, ఉప సర్పంచ్ బైకానిఉమామహేష్ యాదవ్, వార్డ్ మెంబర్స్ గోగు ప్రమీల రమేష్, కనుకు మల్లేశం, మేడి ఆంజనేయులు దేవి, నేరటిమాన సురేష్, వనం అండాలు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలి



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం కొత్త సంవత్సరం లోనైనా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల కోరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత ముందుకు పోవాలని ఆకాంక్షిస్తూ, విద్యార్థులు విద్య లో ముందుకు రాణిం చాలని పిలుపునిచ్చారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరిసేలా భగవంతుడు దీవించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాకి కాశయ్య ,వీర్ల భాస్కర్,దారావత్ కార్తీక్,ఇమ్మడి కార్తీక్ రెడ్డి, పాల్గొన్నారు.

# తాగునీటిని అందించిన సర్పంచ్..



**నూతనకల్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బక్క హేమ్లాతండా లోని ఐదవ వార్డులో గతకొంత కాలం నుండి అక్కడ గల బోర్ పంపు పనిచేయక పోవడంతో గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకురాగ మంగళవారం బోరు పంపుకుమరమ్మత్తులు చేయించి ఆవార్డు ప్రజలకు మంచినీటిని అందిచారు. తమ దాహార్తిని తీర్చిన సర్పం చ్ కి వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 10వ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు

**చిలుకూరు, మేజర్ న్యూస్:** చిలుకూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు పది రోజులుగా తాసిల్దార్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి, ఈ దీక్షకు ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు మాదిగ దీక్షలో పాల్గొని మాట్లాడుతూ, కర్ల రాజేష్ మృతికి కారుణమైన కోదాడ రూరల్ సిఐ ప్రతాప్ లింగం చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి మరియు సిబ్బందిని సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు హత్య నేరం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు, కర్ల రాజేష్ కి మరణానికి కారుకులైన మొదటి ముద్దాయి ఎస్ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి కేసు నమోదు చేయాల్సిన విషయాన్ని, రెండో ముద్దాయి అయినా సీఐ ప్రతాప్ లింగాన్ని అధికారికంగా సస్పెండ్ చేసి, మొదటి ముద్దాయి సురేష్ రెడ్డిని కాపాడే ప్రయత్నం డీఎస్పీ నుంచి ఎస్పీ వరకు ప్రయత్నాలు జరుగుతూనే, చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి రెడ్డిగావటంతోనే స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి రెడ్డిని కాపాడే విషయం లో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని అర్థం అవుతుంది, ఈ విషయంపై ప్రజాని ~్వామ్యంలో ప్రజలు గమనిస్తూనే ఉన్నారు, మేధావి వర్గం ఆలోచన చేస్తూనే ఉన్నదని తెలిపారు అలాగే సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసినట్టు అధికారంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు, ఈ దీక్షలు ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి రాష్ట్ర నాయి ^కులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లేపంగు సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి, దీక్షకు సంఘీ



భావం తెలిపిన సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి చిలువేరు ఆంజనేయులు, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు మండవ అచ్చయ్య, వ్యవసాయ సంఘం జిల్లా అధ్యక్షులు దొడ్డ వెంకటయ్య, మాదారపు వెంకటి, తిరుమల రావు ఈ కార్యక్రమం ఎమ్మెస్ పి జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధల శ్రీను, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు మాతంగి సైదులు, ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కంపాటి రంజిత్, సిద్దెల పిచ్చయ్య, ముదిగొండ చిరంజీవి, కందుకూరి వీరయ్య, ముదిగొండ నాగయ్య,నూకపంగు జనార్ధన్, ముదిగొండ నరేష్, మల్లెపంగు అశోక్, కాంపాటి వీరబాబు, వడ్డేపల్లి గోపి, ముదిగొండ వీరబాబు, మరియు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** నూతన సంవత్సర వేడుకల పేరుతో నిబంధనలను అతి క్రమించి అర్ధరాత్రి పూట రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసు లు కాల్చడం,మద్యం మత్తులో అల్లర్లుసృష్టించిచట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య హెచ్చరించారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లా డుతూ మద్యం మత్తులో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన,సామాన్య ప్రజానీ కానికి ఇబ్బందులు కలిగించిన బైక్ సైలెన్సర్ సౌండ్లు, అనవ సర హారన్ శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకుగురిచేయడం,రహదారులపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడం వంటి చర్యలకు పాల్పడిన వారిపై మినహాయింపులు లేకుండా కఠినచర్యలు తీసుకుంట ~మన్నారు . పోలీసుల నిబంధనలు ఉల్లంఘించిన వారిపైకేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేయడంతో పాటు జైలుకు పంపించడం జరుగుతుందన్నారు.ప్రజలు తమ విలువైన జీవితం, భవిష్యత్తును ప్రమాదంలో పడేసుకోకుండా,శాంతియుతంగా, చట్టాలను పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన పరిణామాలు తప్పవని ఆయన హెచ్చరించారు.ప్రజలకు ఏమైన ఇబ్బందులు ఎదురైనచో డయల్ 100 కు కాల్ చేయాలని కోరారు.ఈ సందర్భంగాఆయన మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి



**ఆత్మకూరు (ఎం), మేజర్ న్యూస్ :** మండలంలోని రాయపల్లి మెయిన్ రోడ్డు నుండి గ్రామంలోకి వెళ్లే దారిలో విద్యుత్ స్తంభాలు విద్యుత్ సరఫరా లేకపోవడంతో వీధి దీపాలు ఏర్పాటు చేయలేకపోతున్నామని తక్షణమే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ ఇంద్రాల అంజయ్య వినతి పత్రం అందజేశారు. వీధి దీపాలు లేకపోవడంతో చీకట్లో విద్యార్థులు మహిళలు గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. వెంటనే ఎమ్మెల్యే స్పందించి జిల్లా విద్యుత్ ఏఈ సుధీర్ కుమార్ కి చెప్పడంతో త్వరలోనే మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు జట్ట ధనంజయ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్ధసాని సిద్ధులు జట్ట లింగయ్య జట్ట శ్రీశైలం పాల్గొనడం జరిగింది.

# మంద కృష్ణ మాదిగ హుజూర్ నగర్ రాక



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు, దళిత సమాజ వెలుగురేఖ మంద కృష్ణ మాదిగ జనవరి 3న హుజూర్ నగర్‌కు రానున్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమై దళితుల హక్కులు, దళితుల సమస్య లు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించనున్నారు. ఈ కార్య క్రమానికి ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ మరియు అనుబంధ సంఘాల నాయకులు, మంద కృష్ణ మాదిగ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఎంఆర్పీఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జ్ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటన హుజూర్‌నగర్ రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుందని స్థానికంగా చర్చ జరుగుతోంది.

# ఉచిత నట్టల మందులను సద్వినియోగం చేసుకోవాలి



**తుర్కపల్లి, మేజర్ న్యూస్:** నటల నివారణ మందులను గొర్ల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి అన్నారు .బుధవారం తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలకు గొర్రెలకు ఉచిత నట్టాల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మందుల వల్ల గొర్రెల్లో అంతర్పరన్న జీవులు నశించి అధిక బరువు, వ్యాధి నిరోధక శక్తి, పునరుత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిని సురేందర్, ఉపసర్పంచ్ యమునా నరేంద్ర, పశు సంవర్ధక శాఖ సిబ్బంది రాఘవేంద్ర,శంషొద్దీన్ ,పెండెం ప్రవీణ్, కావడి ప్రవీణ్, ధనావత్ కృష్ణ పాల్గొన్నారు.

# జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి..



**నూతనకల్,మేజర్ న్యూస్:** జనవరి 3 న జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జనం బాట కార్యక్రమంలో బాగంగా నూతనకల్ కు వస్తున్నారని జాగృతి జిల్లా అధ్యక్షురాలు ఎస్ కృష్ణవేణి అన్నారు.బుధవారం మండల కేంద్రంలో జనం బాట పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ లో మరో ఉద్యమం రూపు దిద్దు కుంటుంది అని సామాజిక తెలంగాణ ధ్యేయంగా కవితక్క ముందుకు సాగుతున్నారని అన్నారు. జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్ర^మం లో తెలంగాణ ఉద్యమ కారులు సామ అంజి రెడ్డి,నకిరేకంటి చిరంజీవి,గడ్డం, యాదగిరి,యాకయ్య,రేణుక, నాగమణి పాల్గొన్నారు.

# ఘనంగా పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవం

**తుర్కపల్లి, మేజర్ న్యూస్:**




తుర్కపల్లి మండలంలోని జేతురం తండా గ్రామపంచాయతీ లో పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు సమాజంలో అందరూ సమానమే అని, కులం, మతం, వర్ణం పేరుతో వివక్ష చూపితే చట్టప్రకారం నేరమౌతుందని తుర్కపల్లి ఇంచార్జీ తహసిల్దార్ శ్రీనివాస్, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం జేతురామ్ తండా సర్పంచ్ భుక్యా సంతోష్ నాయక్ అధ్యక్షతన జరిగిన పౌర హక్కుల దినోత్సవం లో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో సామాజిక అంశాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న, తహసిల్దార్ కార్యాలయం లో సంప్రదించాలని కోరారు. జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి సర్పంచ్, వార్డు సభ్యులకు సహకారం అందించాలని కోరారు. గ్రామంలో బాణామతి, చేతబడి, లాంటి సామాజిక రుగ్మతలను నమ్మకూడద న్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో గోగు లచ్చయ్య అనారోగ్య కారణాల వల్ల చికిత్స పొందగా వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో రాగా బోగారం గ్రామ మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి చేతుల మీదుగా బాధితునికి అందజేయడం జరిగింది వీరి వెంట పాల్గొన్నవారు గ్రామ శాఖ అధ్యక్షుడు మద్యపురి ఐలయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోగు హరిప్రసాద్, మండల యూత్ కాంగ్రెస్ ఉపధ్యక్షుడు కందగట్లరాహుల్, వార్డు మెంబర్స్ గోగు సురేష్ యాదవ్, చిరగోని శిల్పా నవీన్ యాదవ్, నాయకులు జేల్లా దత్తాత్రేయ, గోగు కిష్టయ్య, ఎండి ఇమామ్, బొడ్డుపల్లి లింగయ్య, వనం కిష్టయ్య, పాల్గొన్నారు.

# నల్గొండ కథా సాహిత్యానికి పుట్టినిల్లు

## తెలంగాణ భాషా సాంస్కృతిక సంచాలకులుడా. ఏనుగు నరసింహారెడ్డి



**చిట్యాల, మేజర్ న్యూస్:** నల్లగొండ కథా సాహిత్యానికి పుట్టినిల్లని, కథా ప్రక్రియ పై ప్రత్యేకించి విమర్శ వ్యాసాలు రావడం అభినందనీయమని తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో మంగళవారం వట్టిమర్తి గ్రామానికి చెందిన కవి, కథా రచయిత డాక్టర్ సాగర్ల సత్తయ్య రచించిన కథాదర్పణం కథా విమర్శన వ్యాస సంపుటిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డా. నరసింహారెడ్డి మాట్లాడుతూ కథ మానవ జీవిత ప్రతిబింబమని, తెలుగు కథా సాహిత్యంలో నిలిచిపోయే కథలను రాసిన సత్తయ్య ఇటీవలనే బర్కతి అనే కథ సంపుటిని వెలువరించారని, తెలుగు కథా సాహిత్యంలో నిలిచిపోయే రచనలు చేస్తున్నారని, తాను గొప్ప కథకుడే గాక సాహిత్య విమర్శన రంగంలో వివిధ ప్రక్రియల్లోని రచనలపై సత్తయ్య చేస్తున్న సాహిత్య కృషి అభినందనీయం అన్నారు.సృజన సాహితీ అధ్యక్షులు పెరుమాళ్ళ ఆనంద్ మాట్లాడుతూ కథా దర్పణం సాహిత్య విద్యార్థులకు మరియు పరిశోధక విద్యార్థులకు కూడా ఉపయుక్తమైన గ్రంథమని, విమర్శన రంగానికి గొప్ప చేర్పు అని కొనియాడారు. జిల్లాకు చెందిన కవులు, రచయితలు డా. తండు కృష్ణ? కౌండిన్య, కుకుడాల గోవర్ధన్, పగిడిపాటి నరసింహ, మాదగాని శంకరయ్య, శీలం భద్రయ్య , నిఖిల్ కుమార్, బండారు శంకర్, ముక్కామల జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పరిసరాల పరిశుభ్రతకే నా మొదటి ప్రాధాన్యత



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే తన లక్ష్యమని భావిస్తూ., నూతన సర్పంచ్ గా పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే పనులు ప్రారంభించడం జరిగింది సర్పంచుల కాలం ముగిసిన తర్వాత నేటి వరకు అభివృద్ధి కుంటుపట్టడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది. కల్మలచెరువు గ్రామంలో కొన్ని నెలలుగా పేరుకుపోయిన చెత్తను, మురికి కాలువలను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలుగూరి సత్యనారాయణరెడ్డి బీఆర్ఎస్ నాయకులు గంధం ఎల్లయ్య షేక్ జానిమియా, కాలనీ వాసులు గ్రామ ప్రజలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శబరికి వెళ్లిన అయ్యప్ప స్వాములు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** గోడకొండ్ల మాల్ రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ శబరి కొండ మణికంఠ స్వామి దేవాలయం నుంచి అయ్యప్ప స్వాములు 41 రోజు దీక్ష చేసి అనంతరం ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరారు. ఉదయము శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పకు పంచామృతాలతో అభిషేకం చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములు 18 మెట్లకు పూజ నిర్వహించి గురుస్వాముల ఆశీర్వాదంతో ఇరుముడి కట్టుకున్నారు. 11మంది అయ్యప్ప భక్తులు శబరిమలకు బయలుదేరినట్లు గురుస్వామి పాలకుర్ల. వెంకటయ్య స్వామి తెలిపారు. హార్డ్వేర్ షాప్ రాఘవేంద్ర గురు స్వామి, నంది వనపర్తి ఉప సర్పంచ్ జనిగ. శ్రీశైలం, శ్రీకాంత్, శివ అయ్యప్ప స్వాములు తదితరులు ఉన్నారు.

## బీసీలు రాజ్యాధికార దిశగా ఉద్యమించాలి



**మోత్కూర్,మేజర్ న్యూస్:** బీసీలు ఐక్యంగా ఉండి రాజ్యాధికార దిశగా ఉద్యమించాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి ( బి.ఆర్.ఎస్.ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద బీసీ రిజర్వేషన్ సాధన సమితి సబ్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆ సంఘం నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ దేశ జనాభాలో 70 శాతం పైగా ఉన్న బీసీలు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటిన బీసీలు ఇంకా పేదరికం ,ఆకలి,నిరుద్యోగం, నయ వంచన, దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో 542 పార్లమెంట్ సభ్యులకు బీసీల జనాభా దామాషా ప్రకారంగా బీసీలు 272 ఉండాల్సి ఉంటే కేవలం 108 మంది ఉన్నారని, ఇంకా 18 రాష్ట్రాలలో ఒక్క బీసీ ఎంపీ లేదని తెలిపారు. ఇప్పటికైనా బీసీలు ఏ పార్టీలో ఉన్న ఐక్యంగా ఉండి రాజ్యాధికార దిశగా పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పురుగుల నర్సింహ్మా రాష్ట్ర నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, బయ్యని పిచ్చయ్య, జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, గుండగోని రామచంద్రుగౌడ్, మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్, మండల నాయకులు సూదగాని పాండు, మర్రి కమల్ నాథ్,జనార్ధన్, కోల రాములు, లోడే రాజు, నర్సింహ్మ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన సంతోషీమాత ఆలయ 13వ వార్షికోత్సవాలు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో 13వ వార్షికోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయము సంతోషీమాతకు పంచామృతాలతో అభిషేకం చేశారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు అలంకరణ అనంతరము హోమ కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ఊరే .లక్ష్మణ్ శ్రీదేవి మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆయన అన్నారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాస. భాస్కర్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు మద్దెల కృష్ణ?, బండారు. సీతారాములు, పూజారి శ్రీకాంత్ శర్మ ,పాండియన్, ప్రవీణ్ శర్మ తదితరులు ఉన్నారు.

## సంద్ర గణేష్ కుటుంబానికి అండగా ఉంటాం



**హాలియా, మేనేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం చిన్న అనుముల గ్రామానికి చెందిన సంద్ర సత్యనారాయణ – రామలింగమ్మ గార్ల కుమారుడు సంద్ర గణేష్ మూడు రోజుల క్రితం మిర్యాలగూడ లోని హాస్పిటల్ వారి నిర్లక్ష్యం కారణంగా వాటర్ అనుకుని కెమికల్ సేవించి ప్రాణాలు కోల్పోయాడు, అట్టి విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి, వారికి లిచట్టపరంగా పోరాడడానికి తాను ఉచితంగా వాకలత్ చేస్తానని, డిగ్రీ సెకండ్ ఇయర్ చదువుతున్న వారి కూతురుకి డిగ్రీ అయిపోగానే ఉద్యోగం కల్పించే భాధ్యత తనదని తెలియజేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన ఎకె ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్ .ఈ కార్యక్రమంలో అనుముల మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, మున్సిపల్ మాజీ కో–ఆప్షన్ మెంబర్ రావుల లక్ష్మమ్మ లింగయ్య యాదవ్, సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ సంద్ర వెంకటేశ్వర్లు యాదవ్,కూరాకుల మల్లయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు సంద్ర నాగరాజు యాదవ్, రావుల యాదగిరి, రావుల సైదులు బిసి సంఘం నాయకులు గంగుల అంజి యాదవ్, రావుల రాము యాదవ్, మన్నెం కోటి, పిట్టల సందీప్ ముదిరాజ్, కట్టెబోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

చిట్యాల,మేజర్ న్యూస్:



చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో బుధవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను గ్రామ సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ తాపి ప్రారంభిం చనారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెల్లంకొండ లావణ్య, రఘు గౌడ్, గొర్ల కాపరి సంఘం అధ్యక్షుడు మెట్టు నరసింహ, పశు వైద్యాధికారి అభినవ్, %ఎష్ట% మల్లారెడ్డి, గోపాలమిత్ర సత్యనారాయణ, వార్డ్ నెంబర్లు వలిగొండ కవిత సత్యనారాయణ, పాకాల నరసింహ ,రండి నరసింహ, మాజీ ఉప సర్పంచ్ ఆవుల రమేష్ ,మెట్ట అశోక్ ,వలిగొండ సోమయ్య, వర్కాల లింగయ్య, మెట్టు నాగ శంకర్ ,రండి వెంకన్న, దేశపాక మధు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**దేవరకొండ, మేజర్ న్యూస్:** 2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు దేవరకొండ శాసన సభ్యులు బాలునాయక్ హ దయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతకొత్త సంవత్సరం ప్రతి ఒక్కరిజీవితంలో కొత్త ఆశలు, కొత్త అవకాశాలు, సుఖసంతోషాలు నింపాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధిస్తూ, రైతులు, కార్మికులు, మహిళలు, యువతకు మేలు చేకూరే విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు 2026లో మరింత ఫలప్రదంగా కొనసాగాలని అన్నారు.ప్రజల మద్దతుతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామాభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయం లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# రాష్ట్రాల వాటాలో కేంద్రం కోత విధించడం సరైన విధానం కాదు

**బీబీనగర్,మేజర్ న్యూస్:** కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాల హక్కులను పూట పూటకు హరిస్తూ రాష్ట్రాలపై అదనపు భారం వేస్తుందని కేంద్రం పథకాలలో రాష్ట ప్రభుత్వ వాటాలను తగ్గిస్తూ రాష్ట్రాలపై అదనపు బారం మోగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ అన్నారు.బుధవారం సిపిఎం మండల నాయకులు ఎరుకలి బిక్షపతి అధ్యక్షతన జరిగిన బీబీనగర్ మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మారుస్తూ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ పేరుతో పథకాన్ని తీసుకురావడం జరిగింది పేరు మార్చడమే కాకుండా పథకంలో సమూల మార్పులు చేస్తూ గతంలో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 90 శాతం వాటాను భరించేది కానీ కొత్తగా తెచ్చిన పథకంలో మార్పు మూలాన రాష్ట్రం వాటా 60 శాతానికి మార్చి రాష్ట్రాలపై అదనపు భారాన్ని మోపుతుంది అని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ విధానం ద్వారా రాష్ట్రాలపై ఏటా 1300 కోట్ల అదనపు భారం పడుతుందని వారు అన్నారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ బీబీనగర్ పరిధిలో ఉన్న



ఎయిమ్స్ లో ఇంకా అనేక రకాల మౌలిక సదుపాయాలు లేక అక్కడికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని దీనిపై ఉన్నతాధికారులు ద ృష్టి పెట్టి మౌలిక వసతులు కల్పిస్తూ ఎయిమ్స్ ను త్వరితగతిన పూర్తి చేసి పూర్తిస్థాయి ఆరోగ్య సేవలు అందించాలని వారి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం, మండల నాయకులు ఒవల్దాస్ సతీష్, సయ్యద్ ఉమర్, రేసు రామచంద్రారెడ్డి, బండారు శ్రవణ్, మేకల బాబు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన నోముల భగత్ కుమార్



**హాలియా, మేజర్ న్యూస్.:** హలియా పట్టణం, అనన్య వెంచర్ నందు కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల్ల కృష్ణ మాత ృమూర్తి పొదిల్ల జానకమ్మ మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన లినాగార్జున సాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ లి ఈ కార్యక్రమం లో పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, 12వ వార్డు ఇన్చార్జ్ మాతంగి కాశయ్య, వెంపటి అశోక్, సైది రెడ్డి, మారుపాక మల్లి కార్జున్, బండి బాను, బిజిలీ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేయాలి : ఉజ్జిని యాదగిరి రావు

**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి సిపిఐ పార్టీ కార్యాలయంలో పల్లపు .లక్ష్మయ్య అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. కార్యక్రమం ప్రారంభించేముందు గత సంవత్సరం అమరజీవులైన సిపిఐ కార్యకర్తలకు మరియు అమరజీవి విప్లవజాల కామ్రేడ్ పాక హనుమంతు మరియు అమరజీవి కామ్రేడ్ హిడ్మా గారికి ఒక నిమిషం మౌనం పాటించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జనీ .యాదగిరిరావు మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మంలో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ముగింపు కార్యక్రమానికి అత్య ధిక సంఖ్యలో కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని అన్నారు, అదే విధంగా 2026వ సంవత్సరానికి సంబంధించిన సిపిఐ పార్టీ సభ్యత నమోదుకు సంబంధించిన సభ్యత్వ కార్డులు గ్రామ శాఖ అధ్యక్షులకు అందజేసి గ్రామగ్రామాన సభ్యత్వాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు గ్రామ సభలు నిర్వహించి కార్యకర్త లందరు హాజరయ్యే ల చేయాలని అన్నారు, అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన ఉపసర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పాండురంగారావు , మండల కార్యదర్శి పోలే .వెంకటయ్య ,సహాయ కార్యదర్శి ఉజ్జిని. అంజాలరావు మండల



కార్యవర్గ సభ్యులు మల్లోజు .శేఖరా చారి, కొడిదాల వెంకటయ్య ,వేముల బుచ్చయ్య, పల్లపు లక్ష్మయ్య ,షేక్ శంశోద్దిన్ , పార్టీ సభ్యులు బాదం మల్లేష్, కంబాలపల్లి లక్ష్మయ్య, ముస్కు వెంకటయ్య, వెంకటయ్య, జోగు శ్రీరాములు, మల్గం నరసింహ, ఇద్ధి రాములు, వింజమూరి నరసింహ, నల్లగాసు నరసింహ, ముదిగొండ లక్ష్మయ్య, యాచారం శ్రీశైలం, కానూరు వీరయ్య, కకుర్మేటి రాములు, జల్లెల వెంకటయ్య, గోడేటి నరసింహ, గ్యార పరశురాములు, కోడిదూటి సైదులు, మాధగోని యాదయ్య , పోలే లాలయ్య, గుణమోని రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నట్టల మందులను సద్వినియోగం చేసుకోవాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** గొర్రెలు మేకలకు ఉచిత నట్టల మందులను సద్వినియోగం చేసుకోవాలనీ ఇప్పర్తి సర్పంచ్ చీమల రాజు యాదవ్ కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పశువైద్య % డ% పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల మందుల పంపిణీ కార్యక్రమాన్నీ బుధవారం ఇప్పర్తి గ్రామంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల మందుల ను పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశుపోషక రైతుల ఆర్థికాభివ ృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ అవకాశాన్ని పశువులు ఉన్న ప్రతి రైతులకు ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర చెరుకుపల్లి సత్యనారీ, గుండాల గోవింద్, బూడిద జంగయ్య, పాసు యాదయ్య, పాసు కృష?, ఈరటి శివ, ఈరటి రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అండగా ఉంటా



**మునుగోడు,మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి అండగా ఉంటానని మునుగోడు మండలం, పలివెల గ్రామం మూడవ వార్డు సభ్యుడు ఆనగంటి కృష్ణఅన్నారు. బుధవారం ప్రాథమిక పాఠశా లలో విద్యార్థులకు పలకలు, పెన్నులతో పాటు పలు ఉపయోగపడే వస్తు వులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు వ్యవస్థను అరికట్టడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలో బలోవేతానికి తన వంతుగా క ృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులందరూ ప్రభుత్వ ఉద్యోగాలు రావాలంటే ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెరుకు సునీత సైదులు, వార్డు సభ్యులు కొండూరి మాధవి మల్లికార్జున్,బత్తుల శేఖర్,గోసు కొండ మల్లేష్, ప్రధానోపాధ్యాయులు ఆదే సత్యనారాయణ, ఉయ్యాల సోమయ్య, నాయకులు దాడి జితేందర్ రెడ్డి, సొల్లేటి నరసింహ చారి, రాజేందర్ రెడ్డి,రాము, శ్రీనివాసు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధితో పాటు మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత



**మునుగోడు,మేజర్ న్యూస్:** గ్రామ అభివ ృద్ధితో పాటు మహిళల సంక్షేమా నికి ప్రాధాన్యత ఇస్తామని కోరటికల్ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య అన్నారు.బుధవారం మండలంలోని కొరటికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. మహిళల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివ ృద్ధితో పాటు మహిళల సంక్షేమానికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మం దుల అంజయ్య, వార్డు సభ్యులు దండు లింగయ్య, అద్దంకి భారతమ్మ, చింతపల్లి సుశీల, అద్దంకి వెంకన్న, మాదిరెడ్డి దేవకమ్మ, బొల్లం యాద య్య, బోడిశ మల్లేష్, కురపాటి గిరి పాల్గొన్నారు.అలాగే పంచాయతీ కార్యదర్శి జి శ్రీనివాస్, విబికే బేరి రామదాసు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారంపై దృష్టి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** మండలంలోని రామునిగుండ్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఐదు తండాల్లో కొనసాగుతున్న విద్యుత్ సమస్య లపై సర్పంచ్ గోపి నాయక్ తండాల్లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ అంతరాయాలు,లైన్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ సంబంధిత ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు ఏర్పడిన చోట సమస్య పరిష్కా రానికి క ృషి చేస్తున్నానని తెలిపారు.సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి విద్యుత్ రైతులకు, వినియోగదారులకు అంతరా యం కలగకుండా పరిష్కరించాలని ఆదేశించారు.తండాలో సమస్యలు ఉంటే వార్డు సభ్యులు బాధ్యతతో పని చేసి పరిష్కరించాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉమ్లా నాయక్, లింగ్యా నాయక్, లైన్‌మన్ నరేందర్ నాయక్,వార్డ్ మెంబర్లు,యువకులు పాల్గొన్నారు.

## మోడీ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి

**చండూర్, మేజర్ న్యూస్:** నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం రైతాంగం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ లు పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు రైతువ్యవసాయ కార్మికసంఘాల ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గం రౌండ్ టేబుల్ సమావేశం చండూరు మార్కెట్ యార్డులో ఏర్పుల యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక చట్టాలను తెచ్చి దేశ ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తుందని విమర్శించారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్ని రద్దుచేసి నాలుగు లేబర్ కోట్స్ తెచ్చి కార్మిక వర్గాన్ని మరింత దోపిడీ చేయడానికి అవకాశం ఇచ్చిందని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా వామపక్షాల మద్దతు 2005 లో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో పేదలు పొట్టలు కొట్టే విధంగా విబిజి రాంజీ చట్టం తేవడం దుర్మార్గమైన చర్యాని అన్నారు. రైతాంగానికి అండగా ఉంటామని చెప్పిన మోడీ సర్కార్ కనీస మద్దతు ధనల చట్టం చేయకపోగా విద్యుత్ సవరణ బిల్లు పేరుతో విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుపరం చేసి ప్రజల భారం పడేవిధంగా కొత్త చట్టం తెచ్చిందని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ సహజ వనరులను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం మత విద్వేషాలు రెచ్చగొట్టడం బిజెపి నిదానంగా మారిందని ఈ విధానాలపైన పెద్ద ఎత్తున ప్రజల్ని సమీకరించి పోరాటాలు నిర్వహిసామని అన్నారు. రైతు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘాల దేశవ్యాప్త ప్రచార క్యాంపైంలో భాగంగా నల్లగొండ జిల్లా వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు కరపత్ర ప్రచారం ప్రచార జీపి జాతల ద్వారా ఐతే ప్రజల్ని చైతన్యం చేస్తామని తెలిపారు. జనవరి 19న కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్



అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలపైన ఇప్పుడు తెచ్చిన చట్టాల పైన దేశవ్యాప్తంగా నిర్వహించే ర్యాలీలు సభలు లో భాగంగా నల్లగొండలో నిర్వహించే సభకు కార్మికులు రైతాంగం ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు కర్నాటి మల్లేశం నాంపల్లి చంద్రమౌళి,చాపల మారయ్య, బొట్టు శివకుమార్,సాగర్ల మల్లేష్ ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు దోటి వెంకన్న, సిఐటియు సీనియర్ నాయకులు మోగుదాల వెంకటేశం,సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ, బి ఆర్ టి యు పట్టణ అధ్యక్షులు దశరథ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఏసు,సిఐటియు మండల కన్వీనర్లు వరికుప్పల ముత్యాలు, ఎదుర్ల సునీత, ఏర్పుల పద్మ, నాయకులు కొమ్ము లక్ష్మయ్య, కొట్టం యాదయ్య ,యాసరాని శ్రీను టేకుమట్ల కృష? అచ్చిన శ్రీను, రేవెల్లి యాదయ్య, వల్లూరి శ్రీశైలం, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, పగిళ్ల మధు,గ్రామపంచాయత యూనియన్ రాజు నాయక్, అంగన్వాడీ టీచర్ కంచుకుంట్ల సరిత, మున్సిపల్ యూనియన్ నాయకులు బీపంగి నాగరాజు, నక్క నరసింహ, చేకూరి బిక్షం,తదితరులు పాల్గొన్నారు.

## పల్లె రుచులు ప్రజలకు అందించాలి



**మునుగోడు,మేజర్ న్యూస్:** స్వఛమైన ఆహారం పల్లె రుచులు ప్రజలకు అందించా%ఖతీ% మునుగోడు ఎస్సై ఇరుగు రవి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నారాయణపురం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పల్లెటూరి దాబాను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు పట్టణంలో పల్లె వంటకాలతో ప్రత్యేకతను చాటుతూ పల్లెటూరి దాబాను ప్రారంభించడం హర్షణీయమన్నారు. దీంతో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, సంప్రదాయ పల్లె వంటకాలను ప్రోత్సహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,బీజేపీ మండల నాయకులు గోలి లింగస్వామి, కచలపురం సర్పంచ్ ఏర్పుల మోహన్ బాబు, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ జిట్టగోని యాదగిరి,నిర్వాహకులు నకిరేకంటి వెంకన్న,పాలకూరీ రమేష్, నకిరేకంటి శివాజీ,నకిరేకంటి వెంకన్న, బీసం నరసింహ, పాలకూరీ అశోక్, బెల్లి పూర? యాదవ్,జిట్టగోని సైదులు, మహేష్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**చిట్యాల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర డైయిరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ కుమార్ రెడ్డి జన్మదినం సందరరేగా బుధవారం చిట్యాల మండలం లోని ఆయన నివాసంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఉరుమడ్ల గ్రామ సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, ఉప సర్పంచ్ ఉయ్యాల నరేష్, మాజీ ఎంపిటీసీ పోలగోని స్వామి,సోషల్ మీడియా ఇంచార్జ్ పట్ల జనార్ధన్, వార్డు సభ్యులు గంగాపుర%శీ% రాము, మేడబోయిన స్వాతి శ్రీను, మర్రి పూలమ్మ శంకర్ ,జనపాల శ్రీను, ఎలిమినేటి హరీ ప్రసాద్, మందుగుల పార్వతమ్మ, పాకాల దినేష్, కురుపటి లింగయ్య, రూపని యాదయ్య, గుత్తా రవీందర్ రెడ్డి, అనంతుల శంకర్, మర్రి రమేష్,రూపని చంద్రయ్య, మర్రి యాదయ్య, మందుగుల కుమార్ మర్రి సత్తయ్య,బోయ లక్షయ్య, పోలగోని శ్రీశైలం,వసుకుల శంకర్, దుబ్బ యాదయ్య,జనపాల జానయ్య, సాగర్ల మల్లేష్,బెలిజ పరమేష్, సుంకరి అశోక్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన మేధావి డా. యేకుల రాజారావు



**దేవరకొండ, మేజర్ న్యూస్:** దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన తీర్గమల్ల సాలమాన్ గత 30 సంవత్సరాలు దేవరకొండ నీటపారుదల శాఖలో హెల్పర్గా విశిష్ట సేవలందించి బుధవారం దేవరకొండ పట్టణంలోని ఐబిలో జరిగిన పదవి విరమణ కార్యక్రమంలో బహుజన మేధావి డాక్టర్ యే కుల రాజారావు, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి పాల్గొని శాల్వాతో సన్మానిం చి గౌతమ బుద్ధుని చిత్రపటం బహుకరించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ ఉద్యోగానికి మాత్రమే పదవి విరమణ కానీ మీ జీవితానికి కాదని నిజజీవితంలో ఆయురారో గ్యాలతో ఉండి సమాజానికి మీ సేవలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు డివిజన్ ప్రధాన కార్యదర్శి మేడ సైదులు, డివిజన్ ఉపాధ్యక్షులు కోరెక్క చెన్నయ్య, మాల మహానాడు నాయకులు ఎర్ర వెంకటయ్య, కాల వెంకటయ్య, బంధుమిత్రులు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:** భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని పద్మశాలి మహాజన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం మహాజన సంఘ భవనంలో అధ్యక్షుడు సీత శ్రీరాములు వివిధ పద్మశాలి సంఘాలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహాజన సంఘ ఉపాధ్యక్షులు భోగ నరసింహ, అంకం మురళి ,ప్రధాన కార్యదర్శి భారత బాలరత్నం , సంగం చంద్రయ్య,కర్నాటి అంజమ్మ, గంజి అంజయ్య, గుండు పాండు,మార్కండయ స్వామి దేవాలయం చైర్మన్ సీత సత్యనారాయణ, టై అండ్ డై ప్రధాన కార్యదర్శి ముసుకురి నర సింహ, మాస్టర్ వీవర్స్ యూనియన్ అధ్యక్షులు రాపోలు శ్రీనివాస్, పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు, భక్తాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ కడివేరు వెంకటేష్, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ చైర్మన్ అంకం వినోద్, ఆచార్య ఏ కే ఎల్ బి మర్చంట్ సంఘం అధ్యక్షులు గుండు శ్రీరాములు, అంకం యాదగిరి ,భారత ఆంజనేయులు, సురపల్లి శ్రీనివాస్, మిరియాల వెంకటేష్, అటిపాముల నాగేష్ తదితరులు ఉన్నారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ



**భూదాన్ పోచంపల్లి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా బుధవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పెద్ద రావులపల్లి గ్రామంలో సర్పంచ్ మోటే బాలకృష? ఆధ్వర్యంలో 720 మేకలకు, 2320 గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా గొర్ల కాపర్లు గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వర్కాల భానుచందర్ , వైద్యాధికారులు అశోక్ బాబు ,జమీల్, గోపాలమిత్ర వేణుగోపాల్ పాల్గొన్నారు.

## శిక్షణ కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్ :**




భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్ పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో గ్రామీణ నిరుద్యోగ యువత కు వివిధ కోర్సుల కు ఉచిత శిక్షణతో పాటు హాస్టల్ వసతి కల్పించనున్నట్లు సంస్థ చైర్మన్ ఎన్ కిషోర్ రెడ్డి బుధవారము ప్రకటనలో తెలిపారు. కోర్సు వివరాలు డాటా ఎంట్రీ ఆపరేటర్ , డిజిటల్ మిత్ర కోర్సుకు గాను 3 నెలల కాలపరిమితి, విద్యార్హత ఇంటర్మీడియట్ పాస్, టాలీ కోర్సు కు గాను 3 నెలల కాల పరిమితి విద్యార్హత బీకాం పాస్, ఆటోమొబైల్ కోర్సుకు గాను 3 నెలల కాలపరిమితి, విద్యార్హత పదవ తరగతి పాస్, ఎలక్ట్రీషన్,సోలార్ ఇన్స్టలేషన్ కోర్సు కు గాను 6 నెలల కాల పరిమితి విద్యార్హత ఐటిఐ పాస్, కంప్యూటర్ హార్డ్వేర్ , సెల్ ఫోన్ రిపేరింగ్ కోర్సుకుగాను 6 నెలల కాలపరిమితి విద్యార్హత పదవ తరగతి పాస్,సిసిటీవీ , టైలరింగ్ ఎంబ్రాయిడరి,జర్దోజి , క్విల్ట్ మేకింగ్ కోర్సు గాను ఆరు నెలల కాలపరిమితి విద్యార్హత 8వ తరగతి పాస్ అయి ఉండాలని అర్హత గల గ్రామీణ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు అర్హత గల ఒరిజినల్ సర్టిఫికెట్స్ ,జిరాక్స్ సెట్, 2 పాస్ పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో జనవరి 5న సంస్థలో జరిగే అడ్మిషన్ కౌన్సిలింగ్ కు హాజరు కావాలని వారు తెలిపారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 9133908000, 9133908111, 9133908222, 994846611లను సంప్రదించాలని తెలిపారు.